రాఖీలు కడితే.. నోటీసులు!

- కేటీఆర్‌కు దట్టి, రాఖీలు కట్టిన ఆరుగురు మహిళా కమిషన్ సభ్యులకు తాఖీదులు
- మహిళా కమిషన్ ఎదుట కేటీఆర్ హాజరు
- యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసినట్టు కమిషన్‌కు వివరించా
- మరోసారి రమ్మన్నారు.. తప్పకుండా వెళ్తా
- బీఆర్ఎస్ మహిళా నేతలపై కాంగ్రెస్ మహిళా నేతల దాడులను ఖండిస్తున్నా: కేటీఆర్

హైదరాబాద్‌లోని బుద్ధభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుకు రాఖీలు కట్టిన మహిళా కమిషన్ సభ్యులకు రేవంత్‌రెడ్డి సర్కారు నోటీసులు ఇచ్చింది. తెలంగాణ మహిళా కమిషన్ ఎదుట శనివారం హాజరైన కేటీఆర్‌ను సోదరుడిగా భావించి కమిషన్ సభ్యులు దట్టి, రాఖీలు కట్టారు. ఇటీవలే రాఖీ పండుగ జరగడంతో సోదరుడిగా భావించి కేటీఆర్‌కు ఆరుగురు సభ్యులు రేవతిరావు, అఫ్రోజ్ షాహీనా, గజ్జెల పద్మ, ఉమాయాదవ్, సూదమ్ లక్ష్మి, కొమ్రు ఈశ్వరి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్‌కు కార్యాలయంలోనే రాఖీ కట్టడంపై కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమె ఆదేశం మేరకు కమిషన్ కార్యదర్శి ఆ ఆరుగురు సభ్యులకు నోటీసులు జారీచేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీపౌర్ణమి రోజు రాఖీ కట్టారు. సోదరుడిగా భావించి కేటీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా కమిషన్ సభ్యులపై మాత్రం రేవంత్‌రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలకు దిగడం గమనార్హం.

మహిళలపై దాడుల సంగతేంటి?

రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులపై మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణాలపై ఇటీవల యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చేందుకు శనివారం హైదరాబాద్‌లోని బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చట్టాన్ని, మహిళలను, రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవించే వ్యక్తిగా మహిళా కమిషన్ ఎదుట హాజరైనట్టు చెప్పారు. మహిళలపై తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యలకు అప్పుడే క్షమాపణ చెప్పినట్టు తెలిపారు. మహిళలపై తనకు అపారమైన గౌరవం ఉన్నదని పేర్కొన్నారు. మహిళా కమిషన్ ఆదేశం మేరకు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇచ్చినట్టు వివరించారు. తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశానని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. గత 8 నెలల్లో మహిళలపై జరిగిన దారుణాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కొరవడిందని, విద్యార్థుల పట్ల లైంగికదాడుల వంటి అంశాలపై కమిషన్ వద్ద ప్రస్తావించేందుకు అన్ని వివరాలతో వెళ్లినట్టు వివరించారు. కమిషన్ తనను మరోమారు కలవాలని చెప్పిందని, తప్పకుండా మళ్లీ వస్తానని స్పష్టం చేశారు. తన వివరణపై కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలని పేర్కొన్నారు. ఒక మాట దొర్లినందుకే మహిళలను గౌరవించే వ్యక్తిగా క్షమాపణలు చెప్పినట్టు వివరించారు. తనతోపాటు బుద్ధభవన్‌కు వచ్చిన బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులపై మహిళా కాంగెస్ నేతలు నెయిల్ కట్టర్ చాకులతో గాయపరిచారని, ఈ ఘటనను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

దాడి కాంగ్రెస్ దుష్ట సంస్కృతికి నిదర్శనం

కేటీఆర్‌తోపాటు ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మిరెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మహిళా నేతలు కూడా మీడియాతో మాట్లాడారు. మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించడం, వచ్చాక దాడులు చేయడం శోచనీయమమని సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ దుష్ట సంస్కృతికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళల పట్ల కేటీఆర్‌కు నిబద్ధత ఉన్నది కాబట్టే కమిషన్ ఇచ్చిన సమయం కంటే ముందే హాజరయ్యారని చెప్పారు. బాధ్యతాయుతంగా వివరణ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం మహిళా శాసనసభ్యులను అవమానించటంతోపాటు తమ పార్టీ నేతలపై దాడి చేయించారని విమర్శించారు.

ప్రతిదాంట్లో రాజకీయాలు: సబిత

కాంగ్రెస్ పార్టీ ప్రతి దాంట్లోనూ రాజకీయాలు చేసి లబ్ధిపొందాలని చూస్తున్నదని మాజీ మంత్రి, చేవెళ్ల ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. చట్టంపై ఉన్న గౌరవంతో మహిళా కమిషన్ ఎదుట కేటీఆర్ హాజరై తన హుందాతనాన్ని చాటుకున్నారని చెప్పారు. దానిని కూడా మహిళా కాంగ్రెస్ నాయకులు అడ్డుకొనే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, నాయకులపై దాడులు చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులపై భౌతికదాడికి పాల్పడిన వ్యక్తులపై తక్షణమే మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్, దళిత మహిళ, బాలికపై లైంగికదాడి ఘటనలను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకోవాలని సబితారెడ్డి కోరారు.

జిట్టాను పరామర్శించిన కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): అనారోగ్యంతో యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు శనివారం పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతోనూ కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నట్లు వైద్యులు చెప్పారని వారికి తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తదితరులున్నారు.

మహిళా కాంగ్రెస్ దౌర్జన్యం

- మీడియా సాక్షిగా, పోలీసులను అడ్డంపెట్టుకొని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ప్రతినిధులపై దాడి
- నెయిల్ కట్టర్ చాకులతో గాయపర్చిన కార్యకర్తలు
- మహిళ లకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- మహిళా కమిషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

తోపులాడుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ మహిళా శ్రేణులు

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసుపై వివరణ ఇచ్చేందుకు కేటీఆర్ శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర మహిళా కమిషన్ ఎదుట హాజరయ్యారు. కేటీఆర్‌కు సంఘీభావంగా ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు మాలె శరణ్యారెడ్డి తదితరులు వెంట వచ్చారు. కేటీఆర్‌తోపాటు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు వారికి అనుమతి ఇవ్వకపోవడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదే సమయంలో అక్కడే ఉన్న మహిళా కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మీడియా సాక్షిగా పోలీసుల అండతో రెచ్చిపోయారు. మహిళలకు కేటీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు బుద్ధభవన్ గేటును తోసుకొని దూసుకొచ్చారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా నేతలకు గాజులు చూపిస్తూ కవ్వింపు చర్యలకు దిగారు. బీఆర్ఎస్‌కు, కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారిపైకి దూసుకెళ్లడంతో ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్‌కు పోటాపోటీగా బీఆర్ఎస్ మహిళా శ్రేణులు కూడా ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఒక్కసారిగా గందరగోళంగా మారింది. పరస్పరం తోపులాటలు, నినాదాలతో మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట పరిస్థితి రణరంగంగా మారింది. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు పలువురు తమపై నెయిల్ కట్టర్ కత్తులతో దాడిచేశారని బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు ఆరోపించారు. గాయాలను మీడియాకు చూపించారు. మధ్యాహ్నం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతతోపాటు ఇతర మహిళా నాయకులను పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

దొంగ పోలీసులపై చర్యలు తీసుకోవాలి: సునీతారావు

పోలీసులు తమను జుట్టు పట్టుకొని బూట్లతో తన్నారని, దీనిపై పోలీస్ కమిషనర్ విచారణ జరిపించి యూనిఫాం వేసుకున్న దొంగ పోలీసులపై చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్ చేశారు. మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ శనివారం మహిళా కమిషన్ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళన సందర్భంగా పోలీసులు తమపట్ల వ్యవహరించిన తీరును ఆమె ఖండించారు. సంఘటన అనంతరం గాంధీభవన్‌లో సునీతారావు విలేకరులతో మాట్లాడుతూ, తమపట్ల దురుసుగా వ్యవహరించిన పోలీసులపై సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఓ మహిళా కార్యకర్తకు గాయాలు అయ్యాయని, వేలు విరిగిపోయిందని సునీతారావు తెలిపారు.

నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు

సీఎం రేవంత్‌కు వివేకం రావాలి

బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): ఆకతాయితనంతో వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిలో వివేకం నెలకొనాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆశించారు. సీఎం రేవంత్ ముఖ్యమంత్రిగా ఉన్నతిని ప్రదర్శించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సీఎం దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులను తన అనుచరులతో వీరంగం సృష్టించినట్టే.. శనివారం కేటీఆర్ మహిళా కమిషన్ కార్యాలయానికి హాజరైతే అవే చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి తన ఆకతాయితనాన్ని వీడి వివేకంతో వ్యవహరించాలని సూచించారు.

రేవంత్‌రెడ్డి పేరిట ప్రభుత్వ భూమి!

- 2009 ఎలక్షన్ అఫిడవిట్‌లో వెల్లడి
- 2023 అఫిడవిట్‌లో ఎందుకు పెట్టలె
- సోషల్‌మీడియాలో నెటిజన్ ప్రశ్న

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్ పేరిట ప్రభుత్వ భూమి ఉన్నట్టు 2009 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారని, 2023 అఫిడవిట్‌లో ఎందుకు పెట్టలేదని ఎక్స్ వేదికగా భరత్ అనే నెటిజన్ పోస్టు చేశారు. ఈ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గోపన్‌పల్లి సర్వే నంబర్ 372, 306, 3, 292లో భాగం ఉన్నట్టుగా, 127 తన పేరు మీద ఉన్నట్టు 2009 ఎన్నికల అఫిడవిట్‌లో రేవంత్‌పేర్కొన్నారని నెటిజన్ వివరించారు. 2023 అఫిడవిట్‌లో 128/ఏఏ మాత్రమే ఉన్నట్టు తెలిపారని వెల్లడించారు. సర్వే నంబర్ 3, 292 అనేవి ప్రభుత్వ భూములని, ఆ ఊర్లో సర్వే నంబర్ 372 లేనేలేదని పేర్కొన్నారు. సర్వే నంబర్ 3, 292 రేవంత్‌వి అయితే 2023లో ఎందుకు అఫిడవిట్‌లో పెట్టలేదని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్లతోపాటు, రెవెన్యూ రికార్డుల పత్రాలను కూడా అందులో పోస్ట్ చేశారు.

మహిళా జర్నలిస్టులపై దాడులు ఆపండి

- సోషల్ మీడియాలో ట్రోల్స్ నివారించండి
- ఫిర్యాదు చేయగానే స్పందించే సిస్టం పెట్టాలి
- మహిళా జర్నలిస్టుల వినతి

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా తమపై జరుగుతున్న దాడులు, ట్రోల్స్‌ను ఆపాలని తెలంగాణ మహిళా జర్నలిస్టులు డిమాండ్ చేశారు. రాజకీయ వార్తాంశాలను కవర్ చేసే మహిళా జర్నలిస్టులపై పార్టీల కార్యకర్తలు టార్గెట్‌చేసి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ట్రోల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లెలో జర్నలిస్టులు సరిత, విజయారెడ్డి పర్యటించి రుణమాఫీపై గ్రౌండ్ రిపోర్ట్ కోసం వెళ్లినప్పుడు కాంగ్రెస్ మద్దతుదారులు, సీఎం అభిమానులు బైకులతో రౌండప్‌చేసి, కెమెరా, ఫోన్లు లాక్కొని భయభ్రాంతులకు గురిచేశారని ఉదహరించారు. మహిళా జర్నలిస్టుల సమస్యలపై స్పందించే క్విక్ సపోర్ట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా జర్నలిస్టులను రాజకీయ పార్టీలు, మద్దతుదారులు నడిపే పేజీల నుంచి, ఫేక్ అకౌంట్స్ నుంచి వచ్చే ట్రోల్స్‌కు ఆ రాజకీయ పార్టీలనే బాధ్యులను చేయాలని సూచించారు. ఈ మేరకు పోలీస్ శాఖ అన్ని రాజకీయ పార్టీలకు స్పష్టమైన హెచ్చరికలు జారీచేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రానికి చెందిన 48 మంది మహిళా జర్నలిస్టులు సంతకాలు చేసిన పత్రికా ప్రకటనను శనివారం విడుదల చేశారు.

పీసీసీపై పీఠముడి?

- ఎటూ తేల్చని అధిష్ఠానం
- మహేశ్‌కుమార్ గౌడ్‌కు మధుయాష్కీ నుంచి తీవ్ర పోటీ
- సీఎం, సీనియర్ నేతల మధ్య తారస్థాయికి ఆధిపత్య పోరు

హైదరాబాద్, ఆగస్టు 24(నమస్తే తెలంగాణ): టీపీసీసీ అధ్యక్షుడి ఎంపికపై మళ్లీ పీఠముడి పడింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కీలక మంత్రులు ఢిల్లీలో రెండు రోజులు మంత్రాంగం సాగించినా అధిష్ఠానం ఎటూ తేల్చకుండా వారిని తిప్పిపంపింది. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై పార్టీలో ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరినట్టు తెలిసింది. తన అనుయాయులను పీసీసీ పీఠంపై కూర్చోబెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుండగా ఇందుకు చెక్ పెట్టేందుకు సీనియర్ నేతలు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. మొన్నటివరకు పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ పేరు దాదాపు ఖరారైందని అన్నారు. శనివారం మధ్యాహ్నానికి సీనియర్ నేత మధుయాష్కీగౌడ్ ముందువరుసలోకి వచ్చినట్టు ఢిల్లీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆయనకు పలువురు సీనియర్ మంత్రులతో పాటు నేతలు మద్దతు పలుకుతున్నట్టు తెలిసింది. పీసీసీ పదవికి సీఎం రేవంత్‌రెడ్డి సూచించిన పేర్లపై అధిష్ఠానం పెద్దగా ఆసక్తి చూపించలేదని తెలిసింది. అలా చేస్తే.. పార్టీ, ప్రభుత్వం రెండూ ఆయన చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలిసింది.

ఒకరికి ఒకరు చెక్ పెట్టే పనిలో.

సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితులకు పీసీసీ పదవి దక్కొద్దని సీనియర్ నేతలు, తనవారికి కాకుండా ఇతరులెవరికీ పీసీసీ పదవి దక్కొద్దని రేవంత్‌రెడ్డివర్గం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. తన వారికి కాకుండా సీనియర్లకు, అధిష్ఠానానికి దగ్గరగా ఉండే నేతలకు పీసీసీ పీఠం దక్కితే తనకు చెక్ పడినట్టేనని రేవంత్ భావిస్తున్నట్టు పార్టీలో చర్చ జరుగుతున్నది. రేవంత్ వర్గం నేతలకు పీసీసీ పీఠం దక్కితే తమ పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని సీనియర్ నేతలు ఆందోళనలో ఉన్నట్టు చెప్తున్నారు. ఒకరి ప్రయత్నాలను మరొకరు అడ్డుకుంటున్నట్టు సమాచారం.

సీఎం.. సైలెంట్!

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగిసి శనివారం హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. ఈసారి కూడా కాంగ్రెస్ అధిష్ఠానం వారిని ఉత్తచేతులతోనే తిప్పిపంపింది. పీసీసీ అధ్యక్షుడి ఎన్నిక, మంత్రివర్గ విస్తరణపై తుది నిర్ణయం తీసుకుంటారని భావించినా సీఎం రేవంత్‌రెడ్డి 20వ పర్యటనలోనూ ఢిల్లీ పెద్దలు ఏమీ తేల్చలేదు. దీంతో సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు ఆశావహులంతా ఉసూరుమంటూ తిరిగి రావాల్సి వచ్చింది. ఢిల్లీలో రెండో రోజు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడా బయటికి కనిపించకపోవటం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఇద్దరు కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలు సమర్పించగా.. శనివారం ఎలాంటి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనలేదు. సాధారణంగా ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి సీఎం రోజూ ఏదో ఒక హడావుడి చేస్తుంటారు. అధికారిక కార్యక్రమాలు లేకపోతే కనీసం నేతలతో సమావేశాలు, మీడియాతో చిట్‌చాట్ చేస్తుంటారు. కానీ అలాంటిదేమీ కనిపించలేదు. మీడియాతో కూడా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాత్రమే మాట్లాడారు. దీంతో 'సీఎం ఎందుకు సైలెంట్ అయ్యారు' అని కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చ జరుగుతున్నది.

ఆరు నెలలుగా ముప్పుతిప్పలు

పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం 6 నెలలుగా ముప్పుతిప్పలు పెడుతున్నదని ఆశావహులు మండిపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నుంచీ అదిగో.. ఇదిగో.. అంటూ ఊరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన మంత్రుల ప్రమాణ స్వీకారం అంటూ రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసేదాకా వెళ్లిందని గుర్తుచేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేదాకా కోడ్‌ను, ఆ తర్వాత ఆషాఢమాసం అంటూ అడ్డుకున్నారని చెప్తున్నారు. శ్రావణమాసం మొదలుకాగానే ప్రమాణ స్వీకారమే అంటూ ఊరించారని.. మరో వారంలో శ్రావణం ముగుస్తున్నా తేల్చడం లేదని చెప్తున్నారు. ఓవైపు ఢిల్లీ పెద్దలు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడం, మరోవైపు పార్టీ, ప్రభుత్వంలో ఒత్తిడి పెరగటం వల్లే రేవంత్‌రెడ్డి శనివారం ఎక్కడా కనిపించలేదని చర్చ జరుగుతున్నది.

'ధరణి' రద్దు అనవసరం

- సవరణలు చేసి కొనసాగించవచ్చు
- తప్పుచేసిన అధికారిపై చర్యలుండాలి
- ఆర్ఓఆర్ చట్టంపై మాజీ ఎంపీ వినోద్

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): ధరణి చట్టం -2020 రద్దు చేయాల్సిన అవసరంలేదని, సవరణలు చేస్తే సరిపోతుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రభుత్వానికి శనివారం లేఖ రాశారు. తెలంగాణ రికార్డ్స్ రైట్స్ బిల్లు 2024 కు సూచనలు చేయమని ప్రజలు, న్యాయవాదులు, రెవెన్యూ, రిటైర్డ్ అధికారులను కోరారని చెప్పారు. రెవెన్యూ చట్టాల గురించి తోటి న్యాయవాదులతో కూలంకషంగా చర్చించానని తెలిపారు.

సబ్ సెక్షన్ చేర్చాలి

సెక్షన్-1కు అదనంగా మరొక సబ్‌సెక్షన్‌ను ఏర్పాటుచేయాలని సూచించారు. గత ప్రభుత్వం కూడా ధరణి చట్టం వచ్చాక మార్పులు చేయాలని అభిప్రాయపడిందని గుర్తు చేశారు. ఎన్నికలు రావడంతో చేయలేకపోయారని తెలిపారు. గత ప్రభుత్వ చట్టంలో తప్పు చేసిన అధికారిపై చర్యలు తీసుకునే వెసులుబాటు ఉన్నదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో యాజమానికి ఎక్కడ భూమి ఉన్నా ఒకటే నంబర్ చెప్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో యాంబిగ్యిటీ (సందిగ్ధత, అస్పష్టత) పదాన్ని కొత్త చట్టం నుంచి తొలగించాలని కోరారు. యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ (యూఐఎన్) ఇచ్చారని తెలిపారు. ఆర్వోఆర్ చట్టంలోని 20 సెక్షన్‌లను లోతుగా అధ్యయనం చేసి తమ అభిప్రాయం చెప్పామని తెలిపారు.

ఐకమత్యంతో హక్కులు సాధించుకోవాలి

మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్‌లో ఎంపీ వద్దిరాజు

మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, ఆగస్టు24 (నమస్తే తెలంగాణ) : మున్నూరుకాపులంతా రాజకీయాలకతీతంగా ఐకమత్యంతో హక్కులు సాధించుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ సమావేశం శనివారం నగరంలోని రాజరాజేశ్వరి గార్డెన్స్ హాల్‌లో కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న తమ కులానికి మంత్రివర్గంలో చోటులేకపోవడం విచారకరమన్నారు. త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపెక్స్ కౌన్సిల్ గౌరవ చైర్మన్‌గా కొనసాగేందుకు అంగీకరించిన బీజేపీకి, కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.50కోట్లు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డికి అపెక్స్ కౌన్సిల్ కృతజ్ఞతలు తెలిపింది. కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ విగ్రహాన్ని నగరంలో ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రభుత్వ విప్, అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ ఆది శ్రీనివాస్, పురుషోత్తమరావు, బాలకిషన్, శ్రీరామ్‌చక్రవర్తి, కౌన్సిల్ కోర్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి : 38 Yrs, 5.11", MS, B.Tech, SWE USA 120 K P/A గల వరుడుకు తగిన వధువు కావలెను. 9248064777	★రెడ్డి : 36 Yrs, 5.4", MS, USA, SWE, Govt. Job 65,000 P/A, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి: 43 Yrs, 5'4' M.Tech, SWE, HYD, 30 L P/A గల వరుడుకు తగిన వధువు కావలెను. 7207930999	★రెడ్డి:30 Yrs, 5.5", B.Tech, Central Govt.Job Chennai, 50,000 P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి : 34Yrs, 5.11", MBA (IIT), SWE, 37L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9010051444	★రెడ్డి: 34 Yrs, 5.3", B.Tech, SWE, HYD, 34 L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★కమ్మ: 32Yrs, 5.11", MS, USA, SWE 110K P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9246960888	★కమ్మ: 36 Yrs, 5.3", MBA, Pvt. Job, 30,000 P/M, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★కాపు: 41Yrs, 5.11", B.Tech, SWE, HYD, 20L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9701960229	★కాపు: 34 Yrs, 5ft", B.Tech, Pvt. Job, Hyderabad, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★మున్నూరుకాపు: 36Yrs, 5.10", B.E (Bitspilani) MBA (IIM), SWE, 2L P/M, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9030315599	★మున్నూరుకాపు: 39 Yrs, 5ft, MBA, SWE, 10.5L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★క్షత్రియ: 31Yrs, 5.9", B.Tech SWE 10L P/A, ప్రాపర్టీ 20 Cr గల వరుడుకు తగిన వధువు కావలెను. 9010051444	★ముదిరాజ్: 30 Yrs, 5'7", B.Tech. Pvt. Job, 30,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★గౌడ్స్: 40Yrs, 5.8", MBA, Pvt., Job, 17,000 P/M, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9701960229	★యాదవ: 30 Yrs, 5'5", MBBS, MD, Doctor Well Settled Family గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★పద్మశాలి: 36Yrs, 5.11", B.Tech SWE 33L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 7207930999	★కుల పట్టింపు లేదు: గౌడ్: 29 Yrs, 5'3", M.Tech, SWE, L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★మాదిగ: 34Yrs, 5.8", M.Tech SWE, HYD 24L P/A, గల వరుడుకు తగిన వధువు కావలెను. 9248064777	★కుల పట్టింప